ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 7 | మే | 2024 | పేజీలు : 5


## ఈవీఎంల కమిషనింగ్ పరిశీలించిన కలెక్టర్ ప్రియాంక అల



*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 6, ప్రజాజ్యోతి:*
సోమవారం కొత్తగూడెం రామచంద్ర డిగ్రీ కాలేజ్‌లో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఈవీఎంల కమీషనరింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, అత్యంత పకడ్బందీగా, ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఒక్కొక్క ఈవీఎం కమిషనింగ్ కు ఎంత సమయం పడుతుంది.? ఎంతమంది సిబ్బందిని కేటాయించారు.? తదితర వివరాలనుఅధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎం ల కమిషనింగ్ కీలకమని అన్నారు. కమిషనింగ్ చేసిన వాటికి మాక్ పోల్ చేయాలన్నారు. కమిషనింగ్ లో ఏదైనా సమస్య ఎదురైన వెంటనే టెక్నికల్ సిబ్బందికి, మాస్టర్ ట్రైనర్ల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

- కమ్యూనిస్టు కంచుకోటను కాంగ్రెస్ అడ్డాగా మార్చిన నేత
- గల్లీ నుంచి ఢిల్లీ రాజకీయాల పై అవగాహన కలిగిన నేత..
- పట్టణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పదవుల్లో పనిచేసిన అనుభవం..
- ఎటువంటి పరిస్థితుల్లోనైనా చక్రం తిప్పగలిగే చాణిక్యుడుగా పేరు
- దిశా నిర్దేశం చేసే అనుభవం కలిగిన నాయకుడు లేమితో కళతప్పిన కాంగ్రెస్‌కి "తాండ్ర" రీ ఎంట్రీ తో పునర్వైభవం కలగనుందా?





# తాండ్ర 2లో రీ ఎంట్రీ..?

*భద్రాచలం, ప్రజాజ్యోతి*

**భద్రాచలం నియోజకవర్గం లో 50 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుడిగా మంచి గుర్తింపు ఉండి, మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా చేసిన కోట్ల విజయభాస్కర్ రెడ్డి, జలగం, సంభాని, మర్రి చెన్నారెడ్డి మరియు వైయస్ రాజశేఖర్ రెడ్డిలతో సంబంధాలు కలిగిన నేతగా, కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అత్యంత కృషిచేసిన నాయకుడిగా పిలవబడే తాండ్ర వెంకట రమణారావు ఇటు కార్యకర్తల్లో, అటు ప్రజల్లో అత్యంత అభిమానాన్ని చూరగొన్న నేతగా కొనసాగిన తన రాజకీయ ప్రస్థానం ప్రస్తుతం ఏమిటి అన్నది నియోజకవర్గంలో నడుస్తున్న చర్చ..**

# బెల్ట్ షాపులపై... పోలీసుల మెరుపు దాడులు






- ఒక్కరోజే లక్ష ఆరువేల అక్రమ మద్యం పట్టివేత...
- వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆ అధికారిపై చర్యలు ఉంటాయా..?

*భద్రాచలం, మే 6, ప్రజా జ్యోతి*
పట్టణ పోలీసులు మరియు ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ వరుస దాడులు చేస్తూ బెల్టు షాపుల బెండు తీస్తుంటే, మరి సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ ఎక్కడ అని తీవ్ర విమర్శలు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు బాధ్యతాయుతంగా వ్యవహరించవలసిన అధికారులే అక్రమ మద్యం పట్టుబడిన ప్రదేశానికి వచ్చి "మిమ్మల్ని పది రోజులు ఆగమని చెప్పాను కదా.. ఆ తర్వాత విచ్చలవిడిగా అమ్ముకోవచ్చు కదా" అని ఒక అధికారి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికే తావులేపినట్లు చర్చించుకుంటున్న స్థానికులు. బెల్ట్ షాపు నిర్వాహకుడు పై ఆ అధికారి చేసిన వ్యాఖ్యలు మీడియాలో ప్రచురించడంతో ఆ వ్యాఖ్యలు చేసిన అధికారిపై చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులు సమావేశం అవుతున్నట్లు తెలుస్తుంది.

**36వేల రూపాయల విలువచేసే అక్రమ మద్యం పట్టివేత..**

భద్రాచలం పట్టణ ఎస్ఐలు విజయలక్ష్మి మరియు పివిఎన్ రావు ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్ నియమావళిని అతిక్రమించి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న స్థానిక ఫైర్ స్టేషన్ ఎదురుగా ఉన్న రెండు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి 36వేల రూపాయల విలువచేసే మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సమాచారం....

## మతోన్మాద పాసిస్ట్ బీజేపీని ఓడించాలి

### సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ముద్దా బిక్షం



**ములకలపల్లి, మే 6, ప్రజాజ్యోతి:**

మతోన్మాద పాసిస్ట్ బీజేపీని ఓడించాలని సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ముద్దా భిక్షం పిలుపునిచ్చారు. మండల కేంద్రలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ అధ్యక్షతన సోమవారం లోక్ సభ ఎన్నికల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ముద్దా బిక్షం పాల్గోని మాట్లాడుతూ భారతదేశంలో 18వ పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రచారం జోరందుకుందన్నారు. దేశంలో మతోన్మాద బీజేపీ దాని మిత్రపక్షాలను ఓడించి, ప్రజాస్వామిక లౌకిక, ప్రజాతంత్ర హక్కుల కోసం నిలబడాలన్నారు. మతోన్మాద బీజేపీ ని ఓడించడానికి, ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలనే కేంద్ర కమిటీ పిలుపు మేరకు, ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్, నిమ్మల రాంబాబు, డివిజన్ నాయకులు పూనేం రమేష్, గోనెల రమేష్, మండల కమిటీ సభ్యులు ఎర్రగొర్ల రామారావు, పుప్పాల నాగేశ్వరరావు, ఒరుగంటి శ్రీను, పద్దం లక్ష్మణరావు పాల్గొన్నారు.

## విధిగా బ్యాంకు స్టేట్మెంట్ తీసుకోవాలి

### ఎస్బీఐ మేనేజర్ రాజేంద్ర నాయక్

**ములకలపల్లి, మే 6, ప్రజాజ్యోతి:**



ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో బ్యాంకులో రూ.50 వేల కంటే ఎక్కువ నగదు డ్రా చేసుకునేవారు తప్పకుండా బ్యాంకు ఖాతా స్టేట్మెంట్ తీసుకోవాలని ఎస్ బిఐ ములకలపల్లి బ్రాంచ్ మేనేజర్ బానోతు రాజేంద్ర నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నియమానవళి ప్రకారం రూ యాభై వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్ళటానికి నగదుకు సంబందించిన ఆధారాలు తప్పనిసరిగా ఉండాలనే నిబంధనలు ఉండటంతో అత్యవసర పరిస్థితుల్లో నగదు తీసుకువెళ్ళే వారు ఇబ్బందులు పడకుండా బ్యాంకులో లావాదేవీలు జరిపిన సమయంలోనే బ్యాంకు నందు తప్పకుండా ఎక్కౌంట్ స్టేట్మెంట్ తీసుకోవాలని ఆయన సూచించారు. లావాదేవీలు జరిపే ఖాతాదారులు బ్యాంకుకు వచ్చేటప్పుడు విధిగా ఖాతా పుస్తకం, ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని సూచించారు. నగదు డ్రా చేసి తీసుకువెళ్ళే కన్నా, బదిలీ చేయడం శ్రేయస్కారం అని తెలిపారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**టేకులపల్లి, మే 6, ప్రజాజ్యోతి:**

అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని సోమవారం టేకులపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటన మండలం జరిగింది. టేకులపల్లి ఎస్సై సైదా రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండల కేంద్రానికి చెందిన భూక్య లాలు, అమెడ నాగభూషణంలకు చెందిన రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు లాలు ఇంటిలో తనిఖీ చేయగా 29 బస్తాల లో 30కేజీల చొప్పున నిల్వ ఉన్నాయన్నారు. 8.7 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు గుర్తించి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.


## ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 60వేలు సీజ్

**టేకులపల్లి, మే6, ప్రజాజ్యోతి:**

పార్లమెంట్ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న రూ. 60వేల నగదును పట్టుకొని సీజ్ చేసిన సంఘటన సోమవారం మండలంలో ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు వద్ద చోటు చేసుకుంది. టేకులపల్లి ఎస్సై సైదా రవూఫ్ ఆధ్వర్యంలో వాహన తనిఖీ చేస్తున్న క్రమంలో కోయగూడెం గ్రామానికి చెందిన మల్లెబోయిన వీరబాబు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా రూ. 60వేలు నగదు తరలిస్తుంటే పట్టుకొని సీజ్ చేసి ఎఫ్ఎస్ఈఓ కు అప్పగించారు.

## తాండ్ర రీ ఎంట్రీ...?

**భద్రాచలం, మే 6, ప్రజాజ్యోతి:**



**తాండ్ర రాజకీయ నేపథ్యం..**

భద్రాచలం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నుంచి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, జిల్లా సెక్రెటరీ, జిల్లా ఉపాధ్యక్షులు గా వివిధ క్రియాశీలక పదవుల్లో పనిచేసిన నేపథ్యం తనది. అంతేకాకుండా మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భద్రాచలానికి టీవీ స్టేషన్,అయ్యప్ప టెంపుల్, మూడు వాటర్ ట్యాంకులు ని మంజూరు చేయించిన ఘనత తనది. భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలాన్ని సేకరించి కార్యకర్తలకు ఒక వేదికని సమకూర్చటం కోసం తాను తీసుకున్న చొరవ కార్యకర్తలు మరువలేనిది. నియోజకవర్గంలో అతిపెద్ద నాయకులైన కె.వి రమణ, చందా లింగయ్య, పలివెల మాధవరావు, మైథిలి రెడ్డి,అనంత రెడ్డి, నర్సిరెడ్డి నాయకులతో కలిసి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం చేసిన కృషి ఈనాటికీ మరువలేనిది అని ఆ తరం నాయకులు పలువురు ప్రశంసిస్తూ ఉంటారు. రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రి హోదాలో భద్రాచలం నియోజకవర్గం పర్యటనకు వస్తున్న సమయంలో రేకపల్లి బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలను తరలించేందుకు 50 లారీలను ఏర్పాటు చేసి, వందల మందిని సభకు హాజరు పరిచి ఆ కార్యక్రమం విజయవంతం అవడంలో కీలక భూమిక పోషించిన తాండ్ర వెంకట రమణారావు యొక్క నాయకత్వ లక్షణాలను చూసి శభాష్ అన్న దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ. అంతటి కాంగ్రెస్ పార్టీ భావజాలం మరియు రాజకీయ విలువలు కలిగిన నాయకునిగా పేరు ఉన్న ఆ నేత, ప్రస్తుతం కాంగ్రెస్లో లేకుండా ప్రత్యర్థి పార్టీలో కొనసాగడానికి కారణాలేమిటి..?

**అసలేం జరిగింది..?**

ఇటీవల జరిగిన కొన్ని రాజకీయ సమీకరణాల నేపథ్యంలో అత్యంత అనుభవజ్ఞుడైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గా పిలవబడే తాండ్ర వెంకట రమణారావు భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి అనేది ప్రభుత్వంలో ఉన్న పార్టీ తోనే సాధ్యమని భావించి, గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు తన సన్నిహితులు, అనుచరగణం మరియు గులాబీ పార్టీలో ఉన్న అధిష్ఠాన వర్గాల ఒత్తిడి తో టిఆర్ఎస్ పార్టీలో చేరడం, ఆ తర్వాత గెలిపించిన ఎమ్మెల్యే మరియు తనతో పాటు టిఆర్ఎస్ లో చేరిన తన కేడర్ అంతా కాంగ్రెస్ గూటికి చేరడంతో ఒక్కసారిగా భద్రాద్రిలో రాజకీయ ముఖచిత్రం మారిన నేపథ్యంలో తాండ్ర వెంకట రమణా రావు స్తబ్దతగా ఉండిపోయారు. దీంతో కాంగ్రెస్లోని కీలక నేతలంతా తాండ్ర వెంకటరమణారావుకి పార్టీ లోకి రీఎంట్రీ ఇవ్వాలని తమ దూతల ను పంపిస్తున్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో భద్రాచల ప్రాంత అభివృద్ధిని కోరుకునే కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ వాదిగా పేరు ప్రఖ్యాతలు ఉన్న తాండ్ర ఏ నిర్ణయం తీసుకుంటారో ? అని కార్యకర్తల్లో, ప్రజల్లో తీవ్ర చర్చ కొనసాగుతుంది.



## ఈవీఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**భద్రతాపరంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు**

**ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**అశ్వారావుపేట, మే 6, ప్రజాజ్యోతి:**



ఈనెల 13న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, భద్రతాపరంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నామని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ అన్నారు. సోమవారం అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ ఈవీఎం యంత్రాల, వీవిప్యాట్ల కమిషనింగ్ ప్రక్రియను స్థానిక వ్యవసాయ కళాశాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించిన 184 పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ లు, వివి ప్యాట్ల కమిషనింగ్ చేపడు తున్నామన్నారు. బ్యాలెట్ యూనిట్ల విషయంలో తగిన జాగ్రత్తలు వహించాలని సంబంధిత సీలింగు లు చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం వ్యవసాయ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను తనిఖీ చేసిన ఆయన పోస్టల్ బ్యాలెట్ కి సంబంధించి నిర్వహిస్తున్న రిజిస్టర్ లను పరిశీలించారు. ఇంతవరకు ఎంత మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని ,పోలింగ్ ప్రక్రియలో చేపడుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావు పేట నియోజకవర్గం సహాయ రిటర్నింగ్ అధికారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణు గోపాల్, స్థానిక తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటును హక్కును వినియోగించుకోవాలి

### పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్

**ములకలపల్లి, మే 6, ప్రజాజ్యోతి:**




రాబోయే లోక్ సభ ఎన్నికలు సజావుగా జరగాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశానుసారం కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు బలగాలు, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అండగా మేమున్నాం మీ పవిత్రమైన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కోవాలని ప్రజలకు సూచిస్తూ సోమవారం మండల కేంద్రంలో పోలీసులు భారీ కవాతు నిర్వహించారు. పాత పోలీసు స్టేషన్ నుంచి ప్రారంభమైన కవాతు మండల కేంద్రంలో ని విధులగుండా రామాలయం విధి మీదుగా ప్రధాన కూడలి వరకు సాగింది. పోలీసులు చేపట్టిన కవాతు కార్యక్రమం స్థానిక ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా డిఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ జరగబోయే లోక్ సభ ఎన్నికలలో ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అండగా మేమున్నామని, ప్రజలు ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా పవిత్రమైన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సిఐ నవీన్ కుమార్, అశ్వారావుపేట సిఐ జితేందర్ రెడ్డి, ఎస్సైలు ఎం రాజమౌళి, సాయికిషోర్ రెడ్డి, శ్రీను, పోలీస్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీతో కూడా అబద్ధం చెప్పించిన గుంపు మేస్త్రి: జెట్పీటీసీ పోషం

**మణుగూరు, మే 6, ప్రజాజ్యోతి:**

పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మణుగూరు మండలంలోని అశోక్ నగర్, చెరువుముందు సింగారం గ్రామం సమావేశంలో మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు జరుగుతున్నవి, ప్రతి నెల మహిళలకు 2500 పడుతున్నాయని నిర్మల్ సభ సాక్షిగా అగ్ర నేత రాహుల్ గాంధీతో మాట్లాడించి మళ్లీ తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు, కళ్యాణ లక్ష్మి ఒక లక్ష 116 తో పాటు తులంబంగారం ఇస్తా అన్నరు, ఇచ్చిన కళ్యాణ లక్ష్మి చెక్కులు బోన్స్ అయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ఈ సమావేశంలో కూనవరం మాజీ సర్పంచ్ ఏనిక ప్రసాద్, ఇప్పల సింగారం మాజీ సర్పంచ్ పాల్వంచ ఈశ్వరమ్మ, మాజీ ఎంపీటీసీ వల్లభనేని రమణ, మేకల రవి,మాజీ వార్డ్ మెంబర్ బర్మావత్ నరసింహా రావు, ఉపేంద్ర,మండల నాయకులు మడి వీరన్నబాబు, వీరపనేని చెన్నకేశవులు, కంభంపాటి శ్రీను, తిగుళ్ల శ్రీను పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితని గెలిపించండి

## బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

**దుమ్ముగూడెం, మే 6, ప్రజా జ్యోతి**



సోమవారం దుమ్ముగూడెం మండలంలోని మరాయిగూడెం లో 6 బూతులు,తురుబాకలో 5 బూతులు కొత్తూరులో 2, బూతుల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాట్లాడుతూ అబద్ధపు, అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హామీలు అమలు చేయలేక గత ప్రభుత్వం పై బురద చల్లుతున్నారని, గతంలో కె.సి.ఆర్ చేసిన అభివృద్ధిని తెలంగాణలో ఏ గ్రామంలోకి వెళ్లిన కనిపిస్తుంది అని, 60 ఏండ్లుగా గ్రామాలు మంచినీళ్ల లేక అల్లాడేవని, కరెంట్ కష్టాలు ఉండేవని కానీ పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కరెంట్ కష్టాలు లేకుండా,మంచి నీటి ఇబ్బందులు కలగకుండా,ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కంటికి రెప్పలా కాపాడుకున్నారని . అమలు గాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్ళీ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణను విధంగా అయితే వివక్షతకు గురిచేసిందో, అదే పద్ధతిలో తెలంగాణ ఢిల్లీ గులాములకు తాకట్టు పెట్టిందని తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోతు కవితకి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మనే రామకృష్ణ,సీనియర్ నాయకులు సాగి శ్రీను వాసు రాజు,అధ్యక్ష కార్యదర్శులు అన్నే సత్యనారాయణ మూర్తి, కణితి రాముడు, ఎంపీపీ రేసు లక్ష్మి, ఉపాధ్యక్షులు తునికి కామేష్, అపక. వీర్రాజు. మాజీ సర్పంచులు సోడి కొండయ్య, కటిబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు బొల్లి వెంకట్రావు ,కొత్త మల్లేష్, అపక శ్రీను,వెంకటేష్, కంజ నాగేశ్వరావు,పొడియం సుబ్బారావు, పాయం వెంకటేశ్వర్లు, కర్సం రాజు, కారం వెంకటేష్,సాగి వర్మ, కల్లూరి కామేష్,మర్మం గంగరాజు, జిలకర గంగరాజు , కట్టం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ బస్సు యాత్రతో సీఎం కు మతిభ్రమించింది

## జెడ్పీటీసీ పోశం నరసింహారావు

**మణుగూరు రూరల్, మే 6, ప్రజాజ్యోతి:**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ ఐదు నెలలకే రేవంత్ రెడ్డికి ప్రజల నుండి తిరుగుబాటు ప్రారంభమైందని అన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్ని పథకాలు సరైన టైంలో ప్రజలకు చేరేవని, కల్లిబోళ్ల మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తూ, ఉన్న పథకాలను కూడా సరైన టైమ్ లో ఇవ్వకుండా పెన్షన్లు ఒకనెల రెండు నెలలు తప్పించి ఇస్తున్నారని ప్రజలు చెప్పున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల పైగా పోలీస్, ఏఎన్ఎం, జిఎన్ఎం, ఫారెస్ట్, సింగరేణి, టీచర్స్ ఉద్యోగ నియామకాలు చేపట్టింది నిజంగాదా, రాష్ట్రవ్యాప్తంగా 1200 వందల కు పైగా గ్రామపంచాయతీ లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఏర్పాటుచేసి నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను అందించింది నిజం కాదా ! అందులో అదనంగా ఉద్యోగ నియమకాలు చేపట్టింది నిజంకాదా !! 12731 తండాలను గిరిజన గ్రామాలను గ్రామపంచాయతీలు గా ఏర్పాటుచేసి జూనియర్ కార్య దర్శులు నియమించి వారిని పేర్మి నెంట్ చేయలేదా!! అందులో పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసి నెలకు 8,500 జీతం ఇచ్చింది నిజం కాదా! పవర్ ప్రాజెక్ట్ బీటీపీస్ లో 300 పైగా ఉద్యోగాలు కల్పించింది నిజం కాదా! సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలతో పాటు, కారుణ్య నియామకాలు మరియు 700 పైగా బదిలీ వర్కర్స్ ఉద్యోగ నియమాకాలు చేపట్టలేదా!! కెసిఆర్ ప్రభుత్వంలో చేపట్టిన 26వేల ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు ఇచ్చింది నిజం కాదా!!! పినపాక నియోజకవర్గం లోని 16800 పోడు భూముల సాగుదారులకు 56000వేల ఎకరాలకు పట్టాలు ఇచ్చి వాటికి రైతుబంధు, రైతు బీమా నిజం కాదా!!! నిర్మల్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో నిండు సభలో తెలంగాణ రాష్ట్రంలో ఆరు పథకాలు అమలవుతున్నాయని ప్రతి మహిళకు 2500 ఎకౌంట్లో పడుతున్నాయని అబద్దాలు చెప్పింది నిజం కాదా!!!

ఇన్ని మాయమాటలు చెప్పే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈనెల 13వ తారీఖున జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో తోగ్గుడెం, కూనవరం మాజీ సర్పంచ్ బొగ్గం రజిత, ఏనిక ప్రసాద్, జగడి జ్యోతి, మండల కో ఆప్షన్ సభ్యులు జావిద్ పాషా, మాజీ ఎంపీటీసీలు వల్లభనేని రమణ, మేకల రవి, మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి రామిరెడ్డి, రామ సహాయం వెంకటరెడ్డి, మండల నాయకులు మడి వీరన్నబాబు, ఉడతనేని రవి,జగిడి ప్రసాద్, ఆడబాల సత్యవతి,పాల్గొన్నారు.

# పేదల పక్షాన పోరాడే మోకాళ్ళ మురళి కృష్ణను గెలిపించాలి

**టేకులపల్లి, మే 6, ప్రజాజ్యోతి:**

పేదల పక్షాన పోరాడే సిపిఐ యంఎల్ (న్యూడెమోక్రసి) మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మోకాళ్ళ మురళీ కృష్ణను ఓట్లు వేసి గెలిపించాలని ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షురాలు అనురాధ కోరారు. సోమవారం మండలంలోని బద్దతండ పంచాయతీలో ఉపాధి హామీ కూలీల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈరోజు సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధా నాలను వ్యతిరేకంగా నిలబడి సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ మురళి కృష్ణ కుండ గుర్తుపై ఓటువేసి గెలిపించాలన్నారు. దేశ ప్రజల సంపద, వనరులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ రూ. వందల కోట్ల ప్రజల కడుపులు కొడుతున్నారని విమర్శించారు. 2018లో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, బిజెపి హామీ ఇచ్చిందని, ధరలు తగ్గిస్తామని అవినీతి రహిత పాలన అందిస్తామని, రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని అచ్చేదీన్ పేరుతో అనేక వాగ్దానాలను బిజెపి ఇచ్చిందని అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించారని ఆరోపించారు. పదేళ్ల కాలంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు అదుపు, నిరుద్యోగం పెరిగిపోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు అమ్మకం ద్వారా కోట్లాది మంది ఉద్యోగాలు తొలగినాయని తెలిపారు. 140 కోట్ల మంది భారత ప్రజల్లో 82 కోట్ల మంది పేదలకు రానున్న ఐదేళ్ల కాలంలో ఉచిత రేషన్ ఇస్తామని మోడీ ప్రకటించడం చూస్తే పేదరికం మోడి పాలన తీరు అర్థం




చేసుకోవాలన్నారు. ప్రపంచ ఆకలి సూచీలో 127 దేశాలకు 109వ స్థానానికి భారతదేశాన్ని తీసుకొచ్చిన ఘనత బిజెపి హిందుత్వ పాలకులదని విమర్శించారు. దేశ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్న సందర్భంలో దాని నుంచి దృష్టి మళ్లించేందుకు ముస్లిం, మైనారిటీ, క్రైస్తవ, ఆదివాసి పేరుతో మెజారిటీ హిందుత్వాన్ని రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. మణిపూర్ లో ఆదివాసీ మహిళలపై దాడులు దేశవ్యాప్తంగా ముస్లిం, మైనారిటీ, క్రైస్తవులపై దాడులు విచ్చలవిడిగా పెరిగిపోయాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ భూక్య హరిజా, మండల ఎన్నికల కోకన్వీనర్ కల్తీ వెంకటేశ్వర్లు, నాయకులు నర్సింగ్, మాజీ సర్పంచ్ చిన్ని, ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, పడిత్యా, బాదవత్ ఈర్య, హరిసింగ్, జబ్బార్ లాల్, లింబా, లక్ష్మణ్, జార్జి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బీజేపీ పార్టీని ఓడించండి: కెచ్చల రంగారెడ్డి




**చర్ల, మే 6, ప్రజాజ్యోతి:**

చర్ల మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ ముఖ్య కార్యకర్త సమావేశం మండల కార్యదర్శి కొండ కౌశిక్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ నీతివంతమైన పాలన చేస్తామని కేంద్రంలో అధికారం కొచ్చిన బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు ప్రజాధనాన్ని ధారా దత్తం చేస్తున్నదని విమర్శించారు. దేశంలో ముఖ్యమైన వనరుల నిక్షేపాలను, ప్రభుత్వ సంస్థలను,దేశ విదేశీ కార్పొరేట్ వర్గాలకు కారు చౌకగా కట్టబెట్టిందని ఎద్దేవా చేశారు. చాప కింద నీరు లాగా ఆర్ఎస్ఎస్ అజెండాను అమలు పరుస్తూ ఉమ్మడి సివిల్ కోర్టు చట్టం , కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చట్టం, అయోధ్య రామయ్య మందిరం, ఎల్ఐసి సంస్థలను, బ్యాంకులను, రైల్వేలను ప్రైవేటీకరించిదని ,మతాన్ని అజెండాగా అమలు చేస్తున్న దేవుడి పేరు చెప్పి రాజకీయం చేస్తున్న మతవాద పార్టీ అయిన బిజెపిని ఓడించండి అని ప్రజలకుపిలుపునిచ్చారు. 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ చర్ల మండల సమస్యలను పరిష్కారం పట్టించుకున్న దాఖలు లేదని, బిఆర్ఎస్ పార్టీకి కూడా ఓటు వేయొద్దని తెలిపారు. ప్రతిపక్ష హెూదాలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం స్థానికంగా ఉన్న సమస్యలను కోరేగడ్డ నిర్వాసితులకు ,రైతుల కూలీలకు, వరద బాధితులకు కాంగ్రెస్ నాయకత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి కొండ చరణ్, డివిజన్ నాయకులు దాసరి సాయన్న, మండల నాయకులు శాంత ,పూజారి సామ్రాజ్యం, మెహమదా, నారాయణరెడ్డి , చెన్నం మోహన్ రావు తదితరులుపాల్గొన్నారు.

# మతోన్మాద, ఫాసిస్ట్ బీజేపీని, దాని మిత్రపక్షాలను ఓడించండి: ఆర్. మధుసూదన్ రెడ్డి



**మణుగూరు రూరల్, మే 6, ప్రజాజ్యోతి:**

మే 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కార్మిక హక్కులను కాలరాస్తున్న మతోన్మాద, ఫాసిస్ట్ బిజెపిని, దాని మిత్రపక్షాలను ఓడించాలని, ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కుల కోసం ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి కార్మికులను కోరారు. సోమవారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమావేశాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ బిజెపి ప్రభుత్వం, కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి మందు తరాల కార్మిక వర్గం పోరాడి, రక్త తర్పణ చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడులుగా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ, ఈ దేశ సంపదను మొత్తం అంబానీ. ఆదాని లాంటి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు. కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశంలో మత అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తుందన్నారు. ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా ముద్ర వేసి, అక్రమ కేసులు బనాయించి, జైల్లో నిర్బంధిస్తూ, ప్రజాస్వామిక హక్కులను కాలరాసి నియంతృత్వంగా వ్యవహరిస్తుందన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే ఈ రాజ్యాంగాన్నే మారుస్తామని బహటంగానే ప్రకటిస్తున్నారు అని అన్నారు. ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కులను కాపాడుకోవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కుల కోసం మతోన్మాద, ఫాసిస్టు, బిజెపిని దాని మిత్రపక్షాలను ఓడించాలని ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు.

## ఎన్నికల పట్ల ఆత్మవిశ్వాసం కలిగేలా ఫ్లాగ్ మార్చ్




**టేకులపల్లి, మే 6, ప్రజాజ్యోతి:**

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ప్రజలకు ఆత్మవిశ్వాసం కలిగించేందుకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ తెలిపారు. సోమవారం మండలంలోని బోడు పోలీస్ స్టేషన్ నుండి బోడు గ్రామ పంచాయతీ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించడం జరిగిందని తెలిపారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా పోలీసు సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలు కలిసి విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు. బందోబస్తు మాత్రమే కాకుండా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్టుల్లో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సైద రాహుఫ్, బోడు ఎస్ఐ శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ ను పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు



**ఇల్లందు, మే 6, ప్రజాజ్యోతి:**

మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ యంపి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తల్లి మృతి చెందడంతో సోమవారం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి, మాజీ టిపిసిసి సభ్యులు ఎస్. కె. జానీలు హన్మకొండలోని వారి స్వగృహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అందుబాటులో లేకపోవడంతో ఫోన్ లో పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు పోషం వెంకటేశ్వర్లు, సిరాజ్, సాంబ మహేష్, మారగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ నాయకులు



**చర్ల, మే 6, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి సమక్షంలో చర్ల మండల బి ఆర్ఎస్ రైతుబంధు సమితి అధ్యక్షులు కొస రాజు రాజా, సత్యనారాయణపురం పిఏసిఎస్ వై ఎస్ చైర్మన్ నాగరాజ్, తేగడ ఉపసర్పంచ్ శ్యామల శివ , బోళ్ల వినోద్, అలవాల మహేష్ , చల్ల కోటి వాసుదేవరావు, తదితరులుకాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని నమ్మి పార్టీ లో చేరిన్నారు తెలియజేసిన్నారు.

# స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**భద్రాచలం,మే 6,ప్రజాజ్యోతి.**



మహబూబాబాద్ (ఎస్టీ) పీసీ పరిధిలోని 119-భద్రాచలం (ఎస్టి) అసెంబ్లీ సెగ్మెంట్లలో 176 పోలింగ్ స్టేషన్లకు గాను ఈవీఎం లను కమిషనింగ్ చేసి స్ట్రాంగ్ రూములో భద్రపరచడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. సోమవారం నాడు భద్రాచలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్ రూములో భద్రపరిచిన ఈవీఎం లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ప్రజా ప్రతినిధులు మరియు భద్రతా సిబ్బంది సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ తాళాలు తీసి ఈవీఎం మిషన్లు, బి యులు, సియూలు, వివి ప్యాట్లు అన్ని సక్రమంగా ఉన్నది లేనిది పరిశీలించి, ప్రత్యేక సెక్టార్లు ఏర్పాటు చేసి, సెక్టర్ అధికారులు మరియు వారి సిబ్బంది సహకారంతో సెక్టర్, పిఎస్ వైజ్ గా ఈవీఎం కమిషనింగ్ చేసి డిస్ట్రిబ్యూషన్ కి ముందు స్ట్రాంగ్ రూములో భద్రపరచడం జరిగిందని అన్నారు. ఇంజనీర్ల సమక్షంలో జాగ్రత్తగా పరిశీలించి 23 మంది అభ్యర్థుల ఓట్లు వేసే బ్యాలెట్ పేపర్ మరియు నోటా తో కలుపుకొని 24 అంకెలు ఉన్న బ్యాలెట్ పేపర్ అంటించి, మిషన్లు అన్నియు సక్రమంగా పనిచేస్తున్నది, లేనిది పరిశీలించి ,జాగ్రత్తగా సీలు వేసి స్ట్రాంగ్ రూమ్ కి చేరవేయడం జరిగిందని అన్నారు. స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన ఈవీఎం మిషన్లను, మాక్ పోల్ ను ఆమె పరిశీలించారు. సెక్టరల్ ఆఫీసర్లు, పి ఓ లు ,ఏపీవోలు, సపోర్టింగ్ సిబ్బంది, పోలింగ్ తేదీకి ముందు రోజు ఈవీఎం మిషన్లను పోలింగ్ మెటీరియల్ తీసుకొని వెళ్లే రోజు మాత్రమే ప్రజాప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరవాలని, అంతవరకు సిఆర్పిఎఫ్ జవాన్లు, పోలీసుల రక్షణలో 24 గంటలు కాపలా కాయడంతో పాటు స్ట్రాంగ్ రూమ్ పరిసరాలు మరియు స్ట్రాంగ్ రూమ్ దగ్గర సీసీ కెమెరాల నిఘా నీడలో బయటి వారు ఎవరు లోపలికి రాకుండా భద్రతా సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఎన్నికల విధులలో పాల్గొని సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో నమోదు చేసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులలో పాల్గొంటున్న సెక్టరల్ ఆఫీసర్లు ,పి వోలు ఏపీవోలు, సపోర్టింగ్ సిబ్బంది ఏ ఆర్ ఓ సూచనలను పాటిస్తూ తమకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహించాలని, ఎటువంటి పొరపాటులకు నిర్లక్ష్యానికి తావు లేకుండా పోలింగ్ సిబ్బంది తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి ఎన్నికలు సజావుగా జరగడానికి కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ ఆర్ ఓ దామోదర్ రావు, తాసిల్దార్ శ్రీనివాస్, ఎస్సై విజయలక్ష్మి, సెక్టరల్ అధికారులు, సీసీ రామ్ నాయక్ ,సపోర్టింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# పోరిక బలరాం నాయక్ గెలుపుతోనే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది

**శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు.**

**మతోన్మాద రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ బిజెపి: మచ్చా వెంకటేశ్వర్లు..**

**దేశంలో బిజెపి పార్టీని తరిమికొట్టాలి: రావులపల్లి రవికుమార్**

**భద్రాచలం,మే 6, ప్రజాజ్యోతి.**



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం నియోజకవర్గ కేంద్రం భద్రాచలం పట్టణంలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ ఉమ్మడి ప్రచారం మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి గారి నేతృత్వంలో ఎన్నికల ప్రచారం స్థానిక జగదీష్ కాలనీలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో స్థానిక భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని ప్రజలతో మాట్లాడుతూ..... గత పది ఏళ్లలో ఎంపీలుగా ఉన్న ఇద్దరు కూడా భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి గురించి పట్టించుకోకుండా, చుట్టం చూపుగా ఇక్కడికి వస్తూ పోతూ ఉండేవారని,అలాంటి బాధ్యత లేని వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల బరిలో వామపక్షాలు మిత్రపక్ష ఇండియా కూటమి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందుకు వస్తున్నటువంటి పోరిక బలరాం నాయక్ గారు గతంలో కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు భద్రాచలం నియోజకవర్గం లో కేంద్రం ద్వారా నిధులు తీసుకువచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇక్కడ చేపట్టడం జరిగిందని. ప్రజలందరూ కూడా మన కోసం పనిచేసి, మన ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడిపించగల సత్తా ఉన్న నాయకుడు బలరాం నాయక్ ని ఈనెల 13వ తారీకున జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జీవీఎం ప్యాడ్ పై నాలుగో నెంబర్ లో ఉన్న హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను ఆయన కోరారు. ప్రచారంలో భాగంగా సిపిఎం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు ప్రజలతో మాట్లాడుతూ..... మత రాజకీయాలకు కేంద్ర బిందువు అయినటువంటి బిజెపి పార్టీకి మన్యంలో మనుగడలేదని, కేవలం మతవిద్వేషాలను రెచ్చగొడుతూ, రాజకీయ స్వాలభం కోసం మతాల పరంగా ప్రజల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయం చేసే వారికి కాలం చెల్లిందనీ, రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్నటువంటి బలరాం నాయక్ గారికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియచేస్తున్నామని, నియోజకవర్గ ప్రజలందరూ కూడా బలరాం నాయక్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా సిపిఐ నాయకులు రావులపల్లి రవికుమార్ ప్రజలతో మాట్లాడుతూ. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిజెపి మత విద్వేశాలను రెచ్చగొడుతూ,హింసాత్మక పాలనను కొనసాగిస్తూ, స్త్రీలపై అఘాయిత్యాలను కొనసాగిస్తూ పాలన చేస్తున్నారే తప్ప, ప్రజా రంజక పాలన గురించి, యువతకు ఉద్యోగా కల్పన గురించి ఏ రోజు కూడా కేంద్రంలో ఉన్న బిజెపి ఆలోచన చేయలేకపోయిందని. బిజెపి మూడవసారి దేశంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నారని, ఇలాంటి వికృత పాలన కొనసాగించే బిజెపిని మూడవసారి అధికారంలోకి రాకుండా చేసేందుకే దేశ ప్రజల శ్రేయస్సు కోరుతూ, దేశ సమగ్రతను కాపాడేందుకు ఇండియా కూటమి ఏర్పాటు చేయడం జరిగిందని.సిపిఐ పార్టీ బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ గారిని రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలందరూ కూడా ఈవీఎం ప్యాడ్ పై నాలుగో నెంబర్ సీరియల్ లో ఉన్న హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆయన పార్లమెంటుకు పంపాలని ప్రజలకు విపరించారు. ఎన్నికల ప్రచారంలో సిపిఎం నాయకులు బాల నర్సారెడ్డి , బండారు శరత్ గారు,సిపిఐ నాయకులు నాయుడు ,రామారావు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల్ల రాము, అన్నెం రామిరెడ్డి,దుద్దుకూరు సాయిబాబా,తాండ్ర నరసింహారావు, ఇందుల రమేష్, మహిళా కాంగ్రెస్ నాయకులు తుమ్మల రాణి, కట్ల కళ్యాణి,రూప దేవి, పద్మప్రియ , కాంగ్రెస్, సిపిఎం,సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చదువును ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

**పిల్లలను చదివించడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం**

**టీటీడబ్ల్యూఆర్జేసీ ప్రిన్సిపాల్ తోకల రాజా రామ్**



బూర్గంపాడు, మే 6 ప్రజాజ్యోతి

విద్యార్థులు తమ చదువును ఇష్టపడి పట్టుదలతో చదివితే ఎంతటి కష్టసాధ్యమైన దానినైనా సుసాధ్యం చేయవచ్చునని ఏటూరు నాగారం టి.టి..డబ్ల్యూ. ఆర్. జె. సి. ప్రిన్సిపాల్ తోకల రాజారామ్ అన్నారు. మండల కేంద్రమైన బూర్గంపాడు లోని అంబేద్కర్ కాలనీలో ఏబీఆర్ యూత్ ఆధ్వర్యం లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదట, ద్వితీయ సంవ త్సరాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థుల ను ఘనంగా సన్మానిం చి సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సన్మా నించిన రాజారామ్ మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుంచి చదువు పట్ల ఏకాగ్రత పట్టుదల తో ముందుకు సాగాలంటే తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. విద్యాభివృద్ధి తోనే దేశా భివృద్ధి సాధ్యమవుతుందని అయన అన్నారు. చదువులు నేర్పే ఉపాధ్యాయులు, గురువులతో పాటు తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను చదివించడంలో పట్టుదల కలిగి ముందుకు సాగితే మంచి ఫలితాలు సాధించవచ్చుని ఆయన పేర్కొన్నారు. చదువుతూనే విద్యార్థులకు దూరమైన భవిష్యత్తు ఉంటుందని, చదువులను మధ్యన ఆపి వేస్తే ముందుకు సాగటం కొంత కష్ట సాధ్యమేనని ఆయన తెలిపారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు పరిశీలన చేస్తూ తమ పిల్లల చదువులకు మంచి ఉన్నతమైన బాటలు వేస్తే ఎంతటి కష్ట సాధ్యమైన లక్ష్యాన్నైనా చేరుకోచ్చని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఈ కాలనీలో ఉత్తీర్ణులైన విద్యార్థులను సన్మానించి సత్కరించడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. అనంతరం అంబేద్కర్ కాలనీకి చెందిన 13 మంది విద్యార్థులను శాలువాలతో పూలమాలతో సన్మానించి సత్కరించి స్వీట్ బాక్సును అందజేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టు తోకల మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఈ కాలనీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, కేసుపాక పుల్లయ్య, కేసు పాక మాధవి, కేసుపాక రఘురాం, వేణు, కేసుపాక అనూష తదితరులు ఈ విద్యార్థులను సన్మానించి సత్కరించి వచ్చే ఏడాది నుంచి ఈ కాల నీలో ఉత్తీర్ణత చెందిన విద్యార్థులకు ప్రైజ్ మనీ అంద జేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేసు పాక పుల్లయ్య,ఇసంపల్లి వెంకటేశ్వర్లు, రాయల వెంకటేశ్వర్లు,తోకల రవి ప్రసాద్,కేసుపాక రవి, పాస్టర్ సుజీవ రాజు, నందిపాటి పండు, కేసు పాక రాజేష్, తోకల శంకర్రావు, కేసు పాక సీతారాంబాబు, కేశం పాక మల్లేశ్వరరావు, తోకల శ్రీను, అలవాల దుర్గాప్రసాద్, కేసు పాక రఘురాం, కేసుపాక రేవంత్ సాయి కేసుపాక రామకృష్ణ, తోకల వెంకట రమణ, వంశీ, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ బందిఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దాం

**ఓటుతో ఓడిద్దాం- ప్రజలను గెలిపిద్దాం: బత్తుల వెంకటేశ్వర్లు సీపీఎం**

బూర్గంపాడు మే 6 ప్రజాజ్యోతి

బూర్గంపాడు మండలంలో చెరువు సింగారంలో ఉపాధి పని ప్రదేశాన్ని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు సోమవారం సందర్శించి మాట్లాడుతూ.. ఉపాధి పనికి ప్రమాదం ముంచుకొస్తుందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజల్ని అన్ని రకాలుగా బాదుడు మీదనే ఉంది తప్ప ఏ ఒక్కపని కూడా ప్రజలకి ఉపయోగం లేదని , ఈ పది సంవత్సరాలలో ఒక్క మంచి పనైనా చేయలేదని, సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన ప్రభుత్వం అమలు చేయలేకపోయింది, ఆఖరికి దేశంలో ఉన్న పారిశ్రామిక ఫ్యాక్టరీలు 250 మూతపడే స్థితికి తీసుకొచ్చారనీ , దేశం లోని పెద్ద, చిన్న,మధ్యతరగతి పరిశ్రమలను ప్రైవేట్ పరం చెయ్యాలని ప్రయత్నం చేస్తుంది అని ఆఖరికి ఏన్నో ప్రభుత్వ రంగాలని ప్రవేటుపరం చేయడం కూడా జరిగిందని ,సామాన్య ప్రజల పైన భారాలు మోపుతూ నిత్యవసర సరుకులు కొనలేని పరిస్థితి తీసుకొచ్చారని, పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ పెంచి ప్రజల నడ్డి వీపు విరిచారని, అందుకు రానున్న మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గుర్తు అస్తం గుర్తుకి ఓటేసి గెలిపించాలని, కేంద్రంలోని మతోన్మాద ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని ఇంటికి



సాగానంపాలని ,ఉపాధి కార్మికుల్ని కోరుతూ నినాదాలతో హస్తం గుర్తుకే మన ఓటు అని నినాదాలు ఇచ్చారు.చెరువు సింగారం గ్రామంలో 180 ఓట్లు ఉన్నాయి అవన్నీ హస్తం గుర్తుకే వేస్తామనిఆ గ్రామం ప్రజలందరూ హామి ఇచ్చారు.ఈకార్యక్రమంలోసర్పసత్యనారాయణ సర్ప ముత్తయ్యశెట్టి వసంతరావు కుంజ జోగారావు సోయం వీరస్వామి పోడియం శ్రీను మడకం రాంబాబు సర్ప తిరపతయ్య కొర్సనాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ భూ ఉద్యమ నాయకుడిపై అసత్యప్రచారం చేస్తే సహించేది లేదు

ములకలపల్లి, మే 7,ప్రజాజ్యోతి:

సీతారాంపురం పంచాయితీ సోయం గంగులు గూడెం భూ ఉద్యమాన్ని నీరుగార్చలనే ఉద్దేశ్యంతో కొంత మంది భూసాములకు కోవర్టులుగా మారి ఆదివాసీ భూ ఉద్యమ నాయకులపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని ఆదివాసీ మహిళా నాయకులు హెచ్చరించారు. సోమవారం సోయం గంగులు గూడెంలో ఏర్పటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యమాన్ని తప్పుదోవ పట్టింస్తూ కొందరు కావాలనే అసత్యప్రచారం చేస్తున్నారని, గూడెం లోని మహిళలందరు కలసి రహదారులు వెడల్పు చేస్తుంటే, భూసాములకు కోవర్టులుగా మారిన కొందరు జాతిద్రోహుల సహకారంతో, గిరిజనేతర మహిళ కావాలనే ఆదివాసీ మహిళలను దూషించి, దాడి చేయటమే కాకుండా, నాయకులు గొడవ జరిగిన ప్రదేశం లో లేకపోయిన వారిని కేసులలో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఉద్యమాన్ని నిరుగార్చే విధంగా తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తమపై దాడి చేసి



దూషించిన గిరిజనేతర మహిళా, మరియు మరికొందరిపై ముల్కనపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశామని, దాడి చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఊకే పెద్దమ్మాయి, తానం లక్ష్మి, సరియం వెంకటమ్మ, సరియం లలిత, తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నివారణకు రక్త నమూనాల సేకరణ



టేకులపల్లి, మే 6, ప్రజాజ్యోతి:

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. జే.వి. ఎల్ శిరీష ఆదేశాల మేరకు మండల వైద్యాధికారి డా. కందుల దినేష్ ఆధ్వర్యంలో సోమవారం మలేరియా ప్రభావిత వలస ఆదివాసి గ్రామాలైన సిద్ధారం, మొట్లగూడెం, నాగవరపు జోగు గ్రామాల్లోని ప్రజలలో మలేరియా పారాసెట్ ను ముందస్తుగా గుర్తుంచడానికి రక్త నమూనాలను సేకరించి పరీక్ష నిమిత్తం రాయగశాలకు పంపించనున్నారు కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది వైద్యులు తెలిపారు. 96 మంది వద్ద రక్త నమునాలను సేకరించడం జరిగిందన్నారు. మలేరియా, పారసైట్ ను ముందుగా గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా రాబోయే వర్షాకాలంలో మలేరియా వ్యాధిని అరికట్టడంతో పాటు, వ్యాధి వ్యాప్తిని నివారించడం జరుగుతుందని పేర్కొన్నారు. మరి కొద్ది రోజుల్లో వర్షాకాలం మొదలవుతుందని, మండల ప్రజలందరూ తమ గృహ పరిసరాలను ఎటువంటి నీటి నిలువ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా దోమల పెరుగుదలను నియంత్రించడం వల్ల దోమకాట ద్వారా వచ్చే డెంగ్యూ, చికెన్ గున్య, మలేరియా, మెదడువాపు బోదకాలు తదితర వ్యాధులను అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, సూపర్వైజర్ పోరండ్ల శ్రీనివాస్, నెట్ లెవెల్ హెల్త్ ప్రొ వైడర్స్ శైలజ, చందన, ఏఎన్ ఎం లు, హెల్త్ అసిస్టెంట్ , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఇల్లందు, మే 6, ప్రజాజ్యోతి:

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ చరణ్ జిత్ సింగ్ కోరారు. సోమవారం ఆయన ఇల్లందు పోలీస్ స్టేషన్, స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. అనంతరం పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, ఇల్లందు సీఐ టి. కరుణాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ బూతులను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు



ఇల్లందు, మే 6, ప్రజాజ్యోతి:

పార్లమెంటు ఎన్నికల్లో నేపథ్యంలో ఇల్లందు మండలంలో పలు పోలింగ్ బూతులను సోమవారం మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రచిత్ రాజ్ పరిశీలించారు. పోలింగ్ బూతుల వద్ద ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తయ్యేందుకు ప్రతి రాజకీయ పార్టీ లు సహకరించాలని కోరారు. ఎన్నికల్లో ఓటర్లు ఇలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. డబ్బు, మద్యం అక్రమ రవాణాపై చెక్ పోస్ట్ ల వద్ద దస్తిని ముమ్మరం చేయాలని సూచించారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓ కాశయ్య, ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, ఇల్లందు సీఐ టి. కరుణాకర్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.